సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వర్ధంతి

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ గార్ల/ బయ్యారం/ నెల్లికుదురు/ దంతాలపల్లి, ఏప్రిల్ 2 : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జరిగింది. మహబూబాబాద్ పట్టణంలో కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ, జేరిపోతుల వెంకన్న, బిక్కి వెంకటేశ్వర్లు, ముత్యం వెంకన్న, ముజాల రాజేందర్ గౌడ్, వీరేందర్, కమలాకర్, పాపన్న పాల్గొన్నారు. తొర్రూరులోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, గునిగంటి మోహన్, ఎం.వెంకన్న, దీకొండ మధు, నాగపురి అశోక్ గౌడ్, కనక మహలక్ష్మి గౌడ్ పాల్గొన్నారు. గార్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ, తోడేటి విజయ్ రాముడు, మండ రవి, తోడేటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. బయ్యారంలోని గుండ్రాతి మడుగు క్రాస్‌రోడ్డు వద్ద పాపన్న విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గౌడ సంఘం నాయకులు మండా రాజన్న, బస్వశ్రీను, బత్తిని రామ్మూర్తి, యాకయ్య, వీరన్న, శ్రీనివాస్, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు. నెల్లికుదురులోని పాపన్న విగ్రహానికి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ, రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు యామగానికి వెంకన్న, మండల అధ్యక్షుడు రాగిపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. దంతాలపల్లిలో పాపన్న చిత్రపటానికి కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్, వెంకటనారాయణ, యాకన్న, అశోక్, జంపయ్య, వెంకన్న, సురేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ సర్వయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ డిమాండ్ చేశారు.


నెల్లికుదురు: పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

తొర్రూరు: పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గౌడ సంఘ నాయకులు

నోటీసులిచ్చారు.. తొలగించడం మరిచారు

డోర్నకల్‌లో డ్రైనేజీపై డబ్బాల తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం

డోర్నకల్, ఏప్రిల్ 2: మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు పక్కన డ్రెయినేజీ కాల్వలపై డబ్బాలను తొలగించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. డ్రెయినేజీ కాల్వలను ఆక్రమించి కొందరు డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తుండగా నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో వాటిని మూడు రోజుల్లో తొలగించాలని మార్చి 24న అధికారులు నోటీసులు జారీ చేశారు. తొలగించకుంటే 2019 మున్సిపల్ చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుని రూ.5వేల నుంచి రూ.10వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ అందులో పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చి తొమ్మిది రోజులు గడిచినా అధికారులు డ్రెయినేజీపై ఉన్న షాపులను తొలగించలేదు. వెంటనే స్పందించి డ్రెయినేజీపై ఉన్న డబ్బాలను తొలగించి ట్రాఫిక్ జామ్ సమస్య తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ పునరుద్ధరించాలి

డీఆర్ఎం భరతేశ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మైనుపాషా

డోర్నకల్, ఏప్రిల్ 2: పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో పునరుద్ధరించాలని సికింద్రాబాద్‌లో డీఆర్ఎం భరతేశ్ కుమార్‌కు డీఆర్‌సీసీ మెంబర్ మైనుపాషా బుధవారం వినతిపత్రం అందజేశారు. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12759) మచిలీపట్నం – బీదర్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12749/12750) కాకినాడ– లింగంపల్లి గౌతమి ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12737/12738), కాజీపేట–విజయవాడ మెము ప్యాసింజర్లు హాల్టింగ్ ఇవ్వాలని అందులో కోరారు. శాతవాహన ఎక్స్‌ప్రెస్, విజయవాడ భద్రాచలం రోడ్డు మెము ప్యాసింజర్ రైట్‌టైంలో నడిపించాలని కోరారు.

క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం

డోర్నకల్, ఏప్రిల్ 2: సర్వర్ డౌన్‌తో మీ సేవ పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యమవుతోంది. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తొలుత తప్పనిసరిగా చేయగా చాలామంది మీ సేవ కేంద్రాల్లో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం కుల ధ్రువీకరణ పత్రం మాత్రమే తప్పనిసరి చేసింది. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రాగా తహసీల్దార్ కార్యాలయంలో పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో జారీకి ఆలస్యమవుతోంది.

డీఎంహెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన రవిరాథోడ్

సన్మానిస్తున్న జిల్లా వైద్యులు, సిబ్బంది

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : జిల్లా కేంద్రంలోని పల్లెదవాఖానలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ భూక్య రవి రాథోడ్ బుధవారం డీఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేసిన మురళీధర్ ఇటీవల ఉద్యో గ విరమణ పొందారు. ఆయన స్థానంలో రవిరాథోడ్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డీఎంహెచ్‌వో రవిరాథోడ్‌ను జిల్లా వైద్యులు ఘనంగా సన్మానించారు. టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, డాక్టర్లు శ్రీకాంత్, నవీన్, కర్ణాకర్, ఝాన్సీ, నర్మద, నాగబ్రహ్మచారి, మంగమ్మ పాల్గొన్నారు.

భగవద్గీత పోటీల్లో గార్ల వాసికి గోల్డ్ మెడల్

గోల్డ్ మెడల్ అందుకుంటున్న ఉమలత

గార్ల, ఏప్రిల్ 2: ఆన్‌లైన్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన గంజి ఉమలత ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించింది. మార్చి 21న కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు గణపతి సచ్చిందనంద స్వామి దత్తపీఠం నిర్వహించిన ఈ పోటీల్లో ఆమె 18 అధ్యాయాలు 700 శ్లోకాలను కంఠస్థంగా చెప్పి ప్రథమ స్థానంలో నిలిచారు. హైదరాబాద్ దుండిగల్‌లోని స్వామిజీ ఆశ్రమంలో బంగారు పతకం అందుకున్నారు.

మార్కెట్‌కు 10వేల బస్తాల మక్కజొన్నల రాక

కేసముద్రం, ఏప్రిల్ 2: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం సుమారు 10వేల బస్తాల మక్కజొన్నలు విక్రయానికి వచ్చాయి. యాసంగిలో సాగుచేసిన మక్కజొన్న పంట చేతికి అందడంతో రైతులు విక్రయానికి తీసుకువస్తున్నారు. ఒక్క రోజే 10వేల బస్తాలు మక్కజొన్నలు రావడంతో యార్డు నిండిపోయింది. బుధవారం మార్కెట్‌లో క్వింటాల్‌కు గరిష్టంగా రూ.2,224, కనిష్టంగా రూ.2,017 పలికింది.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని విరమించుకోవాలి

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 2 : హెచ్‌సీయూ భూముల వేలాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణం వివేకానంద సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. విద్యార్థులను అరెస్టు చేసి లాఠీచార్జి చేయడం అప్రజాస్వామికమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆకుల రాజు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే ఆ భూముల వేలం వేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. రాజమౌళి, సీతారాం, రామ్మూర్తి, రావుల రాజు, నాగన్న, సైదులు, వెంకన్న, భాగ్యమ్మ, లాలయ్య, మచ్చ వెంకన్న పాల్గొన్నారు. నెల్లికుదురు మండలం మునిగలవీడులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు, నీలమ్మ, అనసూర్య, సంగీత, సుజాత, ఎల్లమ్మ, సమ్మక్క, పూలమ్మ పాల్గొన్నారు. డోర్నకల్ గాంధీ సెంటర్‌లో సీపీఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, పెంటిక వెంకట్రాములు, దాసరి మల్లేశం, కోడవండ్ల సైదులు, మేకపోతుల అంజయ్య, రమేశ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్ కుమార్, మౌలానా, నాగేంద్రబాబు పాల్గొన్నారు. గార్లలో నిరసన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి మాట్లాడారు. సీపీఎం నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మౌలానా, నాగరాజు పాల్గొన్నారు. తొర్రూరు గాంధీ సెంటర్‌లో నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, డోనక దుర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, గజ్జి రామ్మూర్తి, నజీర్, దొమ్మటి సోమయ్య, కొండ అయిలమల్లు, మైపాషా, వెంకటేశ్వర్లు, రవి, వెంకన్న పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

డోర్నకల్: గాంధీ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు

సంతకాలు ఫోర్జరీ చేసిన కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

నర్సింహులపేట, ఏప్రిల్ 2: మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకుండా సంతకాలు ఫోర్జరీ చేసి డ్రా చేసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని మాజీ సర్పంచ్ బాదావత్ సరోజా కిషన్ నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో 2019 నుంచి 2024 జనవరి వరకు సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో జీపీ పరిధిలో 31 మంది మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. బిల్లులు 19 మే 2023న ఎస్‌బీఎం ఖాతా నంబర్ 39027482746లో రూ.3,21,020 జమయ్యాయి. ఈ డబ్బులను తన సంతకం, శ్రీ అంజనా గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బాదావత్ భద్రీ సంతకాన్ని జీపీ కార్యదర్శి ఫోర్జరీ చేసి 5 జూన్ 2023న డ్రా చేసుకున్నాడని అతడిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని కోరారు. ఎస్సై సురేశ్‌ను వివరణ కోరగా మాజీ సర్పంచ్ ఫిర్యాదు మేరకు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

రేషన్ దుకాణంలో ఆర్ఐ తనిఖీ

కేసముద్రం, ఏప్రిల్ 2: మండలంలోని ధన్నసరి గ్రామంలో రేషన్‌షాపు 28లో బుధవారం ఆర్ఐ బాబు తనిఖీ చేపట్టారు. తూకంలో తేడా ఉందనే ఫిర్యాదు మేరకు తనిఖీ చేసినట్లు తెలిపారు. తూకంలో సుమారు 700 గ్రాములకు పైగా తక్కువ ఉందని, ఈ విషయాన్ని గుర్తించి సివిల్ సప్లైస్ అధికారులు, పైఅధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు. రేషన్ దుకాణం ఇన్‌చార్జి డీలర్‌గా గాంధీ మోహన్ కాగా, సమీప రేషన్ డీలర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాలని తహసీల్దార్‌కు నివేదిక అందించినట్లు పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేసముద్రం, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గుర్తుతెలియని వ్యక్తి బుధవారం మృతిచెందాడు. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో కొన్ని రోజులుగా యాచిస్తూ జీవిస్తుండేవాడు. మృతుడి ఎడమ మోకాలి నుంచి పాదం వరకు గాయమైనట్లు ఉంది. మృతదేహన్ని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌లో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు. వివరాలు తెలిసిన వారు 8712656954 నంబర్‌కి ఫోన్‌చేయాలని సూచించారు.

సీసీ పనులు ప్రారంభిస్తున్న గుడిపూడి నవీన్‌రావు

అంబేద్కర్ విగ్రహం చుట్టూ సీసీ పనులు ప్రారంభం

మరిపెడ, ఏప్రిల్ 2: పురపాలక సంఘం పరిధిలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ చేపట్టే సీసీ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రామడుగు అచ్యుత్‌రావు సొంత ఖర్చుతో సుమారు రూ.1లక్షా 50వేలతో అంబేద్కర్ విగ్రహం చుట్టూ సీసీ, రెయిలింగ్ పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాషిపంగు రంజిత్, సభ్యులు హరీశ్, విజయ్, రాకేశ్, శివ, జగదీశ్, శ్రీకాంత్, మనోజ్, మోహన్, భాస్కర్, రాము, మాజీ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, వీరబాబు, కృష్ణ, సురేష్, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

ఉగ్గంపల్లి గ్రామ పంచాయతీలో జలదానం

జలదానాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ పూలమ్మ, ఎంపీటీసీ ఉదయమ్మ

చిన్నగూడూరు, ఏప్రిల్ 2: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జలదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు పూలమ్మ, ఉదయమ్మ ప్రారంభించి మాట్లాడారు. ప్రయాణికుల దాహం తీర్చేందుకు జలదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాలి ఆశ జ్ఞాపకార్థం ఏటా గ్రామంలో జలదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక నాయకులు కొమిరెల్లి, జనవికాస మండల కోఆర్డినేటర్ గందసిరి ఉపేంద్ర, సంస్థ బాధ్యులు వాణి, డీ ఉపేంద్ర పాల్గొన్నారు.

వైద్యం వికటించి బాలుడు మృతి

తొర్రూరు, ఏప్రిల్ 2: వైద్యం వికటించి నాలుగు నెలల బాలుడు మృతిచెందిన ఘటన పట్టణంలో బుధవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండలం కోరుకొండపల్లికి చెందిన మహంకాళి రజిత – రామకృష్ణ దంపతుల రెండో కుమారుడు మహంకాళి అభిమన్యు (నాలుగు నెలలు) జ్వరం వచ్చింది. చికిత్స కోసం బుధవారం ఉదయం చింతలపల్లి రోడ్డులోని రోహిత్ పిల్లల ఆస్పత్రిలో చేర్పించారు. డాక్టర్‌ను సంప్రదించగా అతడు ఇంజిక్షన్ వేయడంతో బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

టీచర్లు, విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : వేసవి నేపథ్యంలో జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, గత ఏడాది వేసవి కాలం యాక్షన్ ప్లాన్ ఆధారంగా ఈసారి ప్లాన్ తయారు చేసి గ్రామాల్లో ఎంపీడీవోలు, సెక్రటరీలు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. తాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానిక సోర్స్ ఆధారంగా నీటి సరఫరా చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు, మిషన్ భగీరథ అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్

గార్ల, ఏప్రిల్ 2: ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులకు సక్రమంగా హాజరు కావాలన్నారు. డీటీ సంజీవ, ఆర్ఐ స్వప్న పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

పెద్దనాగారంలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 2: సన్నబియ్యం పంపిణీని బుధవారం ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ నర్సింహులపేట మండ లం వంతడపల, పెద్దనాగారం, రామన్నగూడెం, దంతాలపల్లి మండలం పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల, రేపోణి, దాట్ల, చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు జయ్యారం రేషన్ షాపుల్లో ప్రారంభించారు. పలువురు ఎమ్మెల్యేను ప్రశ్నించగా పూర్తి స్థాయిలో రుణమాఫీ కాని విషయం వాస్తవమేనని, ప్రభుత్వం వద్ద డబ్బుల్లేక పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా అందించలేకపోయామని చెప్పారు. దాట్లలో రేషన్ డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు మహిళలు తెలియజేశారు. జిల్లా పౌర సంబంధాల, పౌరసరఫరాల అధికారులు క్రిష్ణవేణి, ప్రేమ్‌కుమార్, తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఆర్డీవో గణేశ, మండల ప్రత్యేకధికారి వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్, ఎంఈవో శ్రీదేవి పాల్గొన్నారు.

బుక్క బజార్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని బుక్క బజార్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రారంభించారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

50 ఆకుల తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న మాస్‌లైన్ పార్టీ నాయకులు

గంగారం, ఏప్రిల్ 2: ప్రభుత్వం తునికాకు సేకరణ పనుల్లో భాగంగా 50 ఆకుల కట్టకు రూ.5చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఉమ్మడి మండల సంయుక్త కార్యదర్శి పూణెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గ్రామాల్లోని ఆదివాసీ గిరిజనులు ఏప్రిల్ చివరి వారం, లేదా మే మొదటి వారం నుంచి తునికాకు సేకరిస్తారని తెలిపారు. వారికి 50 ఆకుల కట్టకు రూ.5 చొప్పున చెల్లించడంతోపాటు ఆకుల సేకరణలో పాము, పురుగు, అడవి జంతువుల బారిన పడి మరణిస్తే రూ.10లక్షలు, గాయాలు పాలైనవారికి రూ.2లక్షలు, తునికాకు కల్లాలోని కూలీలకు 20శాతం డబ్బులు చెల్లించాలని కోరారు. లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని పూణెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు ఈక భిక్షం, కుర్సం రంగయ్య, పుల్సం నాగేశ్వరరావు, జోగ రామయ్య, వీరస్వామి, రవికుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం


కంటివైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎస్సై రమేశ్‌బాబు

నెల్లికుదురు, ఏప్రిల్ 2: ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి సహకారంతో బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దల జాన్ అధ్యక్షతన ఎస్సై చిర్ర రమేశ్‌బాబు మాట్లాడారు. మొత్తం 105 మందికి పరీక్షలు చేసి 50 మందికి ఆపరేషన్ కోసం హైదరాబాద్‌లోని శంకర్ ఆస్పత్రికి తరలించారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ రమ్య, ప్రోగాం మేనేజర్ గద్దల రామ్మూర్తి, తొర్రూరు కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, ఎఫర్డ్ సంస్థ కో ఆర్డినేటర్ బంగాల రవీందర్, సుష్మిత, చెడుపాక కవిత, బొల్లంపల్లి సంధ్య, చినపాక మహేశ్వరి, బండి రాధిక, ఏరుపుల మహేంద్ర పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవాలి

కొత్తగూడ, ఏప్రిల్ 2: ఆదివాసీలు ఉద్యమాలతోనే హక్కులు సాధించుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆదివాసీలు అభివృద్ధికి దూరంగా, ప్రభుత్వ, సంక్షేమ పథకాలకు నోచుకోకుండా, ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగకల్ప, ఉపాధి లేకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఆదివాసీల భూములు వలసవాదుల ఆధీనంలో అక్రమంగా దోపిడీకి గురైన విధానాన్ని గిర్‌గ్లాని కమిషన్ రిపోర్ట్ తేటతెల్లం చేసిందని పేర్కొన్నారు. జోడే ఘాట్‌లో భారీగా నిర్వహించే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు, నాయకులు అల్లెం జంపయ్య, సిడం రమేశ్, సిబ్బదబోయిన లక్ష్మీనారాయణ, సతీష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

రామాచారిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

దంతాలపల్లి, ఏప్రిల్ 2: మండలంలోని బీరిశెట్టిగూడెం ప్రాథమిక కొన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అనుముల రామాచారి బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఆయన్ను టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్, సురేష్, క్రాంతికుమార్, వెంకట్రామనర్సయ్య పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాలను ఖాతాల్లో జమ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : బకాయి పడ్డ ట్రైకార్ రుణాలను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న నాయక్, హరినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారికి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ గతంలో హామీ మేరకు వెంటనే ఇవ్వాలని, హడావుడిగా రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. కిషన్‌నాయక్, పార్వతి, కిరణ్, శంకర్, హుస్సేన్, హరిలాల్ పాల్గొన్నారు.

బిహార్ గవర్నర్‌ను కలిసిన పర్వతారోహకుడు

బిహార్ గవర్నర్‌తో యశ్వంత్ నాయక్

మరిపెడ, ఏప్రిల్ 2: మండలంలోని భూక్యతండాకు చెందిన పర్వతారోహకుడు భూక్య యశ్వంత్‌నాయక్ బిహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌జీని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశాడు. తాను అధిరోహించిన పర్వతాల చిత్రపటాలను గవర్నర్‌కు చూపి వివరించాడు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు ఆర్థికంగా సహకరించాలని కోరారు.

బెట్టింగ్ యాప్స్ జోలికి పోవద్దు

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవికుమార్

గంగారం, ఏప్రిల్ 2: యువత బెట్టింగ్ యాప్స్‌తో ఎంతో మంది లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, ఎలాంటి బెట్టింగ్ యాప్స్ జోలికి పోవద్దని ఎస్సై రవికుమార్ సూచించారు. బుధవారం మండలంలోని మడగూడెంలో క్రికెట్ టోర్నమెంట్ వద్ద క్రీడాకారులు, కేజీబీవీ విద్యార్థులకు సైబర్ మోసాలపై ఎస్సై రవికుమార్ అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయొద్దని, అపరిచితులకు ఓటీపీలు చెప్పొద్దని, పోలీసులమని చెప్పి వీడియో కాల్ చేసినా టోల్ ఫ్రీ నంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డు రహీం పాల్గొన్నారు.

విత్తన, ఎరువుల డీలర్ల సమావేశంలో మాట్లాతున్న ఏడీఏ విజయచంద్ర

రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

మరిపెడ, ఏప్రిల్ 2: నాసిరకం విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏడీఏ విజయచంద్ర హెచ్చరించారు. బుధవారం స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్‌లో మరిపెడ, తొర్రూర్, పెద్ద వంగర, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు, కురవి, సీరోలు, డోర్నకల్ మండలాలకు చెందిన విత్తన, ఎరువు డీలర్లతో నిర్వహించిన డివిజన్ సమావేశంలో ఏడీఏ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డీలర్లు రైతులకు విత్తనాలు అమ్మితే కచ్చితంగా రశీదు ఇవ్వాలని, రైతులకు ఇచ్చే రశీదులో విత్తనాలకు సంబంధించిన వివరాలన్నీ రాసి రైతు సంతకం తీసుకొని విత్తనాలు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయధికారులు వీరాసింగ్, వినయకుమార్, వాహిని, మరళీమోహన్, భాస్కర్, నరసింహరావు, రామనర్సయ్య, స్వామి, చాయరాజ్, సాంకేతిక వ్యవసాయ అధికారులు శ్రీదేవి, విజ్ఞాన్, మోహన్, రాజు, డివిజన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి

కురవి, ఏప్రిల్ 2: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం ఈనెల 8వ తేదీన చలో హైదరాబాద్ ప్రజాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేర ఆదివాసీ జాతిని హత్య చేస్తున్నదని ఆరోపించారు. వందలాది మంది ప్రజలను ఎన్‌కౌంటర్ల పేర హత్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాసంఘాలు, మేధావులు ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకించాలని, ప్రజాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు భిక్షం, వీరన్న, రవి, నరసింహులు, సుమన్, వెంకన్న, సుభద్ర పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్ సూచించారు. బుధవారం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సైబర్‌క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత పాత్ర కీలకమని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజ రుగ్మతలను నిర్మూలించాలన్నారు. రోజు రోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్‌క్రైమ్ అధికారులు, ఎస్సై విజయ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బొలెరో బోల్తా.. తప్పిన ప్రమాదం

తొర్రూరు, ఏప్రిల్ 2: మండలంలోని అమ్మాపురం శివారులో బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన థమ్స్ అప్ ట్రేడర్‌కు సంబంధించిన వాహనం అమ్మాపురంలో కూల్ డ్రింక్స్ అన్‌లోడ్ చేసి తిరిగి తొర్రూరు వెళ్లే క్రమంలో ప్రమాదానికి గురైంది. వాహనం వేగాన్ని అదుపులో చేయలేకపోవడంతో ఒక్కసారిగా పంట పొలాల్లో బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF
★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

మహిళలకు శుభవార్త
★ శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహింది 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565